


వివరాలు 02లో..


నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 28, మార్చి 2024 పేజీలు: 04

## బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా
# మరోసారి ఆర్కే ఎన్నిక
### అధ్యక్షులుగా కల్వకొలను ప్రవీణ్ రాజు



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 27:

**పట్టణ కేంద్రంలో** బుధవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగిన సందర్భంగా జనరల్ సెక్రటరీగా మరోసారి ప్రముఖ న్యాయవాది గణపురం రామకృష్ణ (ఆర్కే) ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల్లో అధికారులుగా వ్యవహరించిన రావుల రఘురాంరెడ్డి, వల్లపు ఐలోని తెలిపారు. అంతే కాకుండా అసోసి యేషన్ అధ్యక్షులుగా కల్వకొలను ప్రవీణ్ రాజు, ఉపాధ్యక్షులుగా అలువాల శ్రీశైలం, ట్రెజరర్‌గా తొనుకునూరి సైదులు, జా యింట్ సెక్రటరీ తాటికొండ కృపావతి, స్పోర్ట్స్ అండ్ సాం స్కృతిక సెక్రటరీగా మాదగా ని నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గంగాధరి విజ యం, బొర్రా కుమార మిగతా 2లో..



## రాముడు విసిరిన
# బాణం భరత్

- అచ్చంపేటను అయోధ్యగా మార్చడం నా లక్ష్యం
- ప్రధాని మోడీ గెలుపు కోసం దేశమంతా ఎదురుచూస్తుంది
- నియోజకవర్గ బిజెపి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం
- వందలాదిగా హాజరైన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు..
- నాన్న ఆశీర్వాదంతో ప్రజలకు సేవ చేస్తా..: ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్
- యువ నాయకత్వంతో అభివృద్ధి సాధ్యం
- హాజరైన ఎంపీ రాములు, ఆచారి, సుధాకర్ రెడ్డి

2లో..

## అగ్గికి బుగ్గి అయిన
# ఈతవనం..

- 200 ఈత చెట్లు, బైకు దగ్ధం..
- రూ.5లక్షల ఆస్తి నష్టం..
- అనుమానంతో పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్, మార్చ్ 27:

అచ్చంపేట మండల చౌటపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తులు ఈత వనంతో పాటు బైకులు దగ్ధం చేసిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన రైతు మధుసూదన్ గౌడ్ దగ్గర కౌలుకు తీసుకున్న గుత్తేదారు దశరథం బాధితుడు తెలిపిన మిగతా 2లో..





# రాముడు విసిరిన బాణం భరత్





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 27:**

నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా పోతుగంటి భరత్ రాముడు విసిరిన బాణం మని ఎంపీ రాములు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్లో బుధవారం అచ్చంపేట నియోజకవర్గం అన్ని మండలాల భారతీయ జనతా పార్టీ పార్టీ శ్రేణులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముక్తాల రైనయ్య అధ్యక్షతన వహించాడు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యుడు పోతుగంటి రాములు పార్టీ శ్రేణులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అచ్చంపేటను అయోధ్యగా మార్చడం నా లక్ష్యమన్నారు. నాడు ప్రపంచ దేశమంతా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ప్రజానీకం శభాష్ అంటుందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. మన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బిజెపి పార్టీకి కానుకగా ఇవ్వవలసిన సమయం దగ్గర పడింది అన్నారు. యువ నాయకుడు భరత్ ప్రసాద్ రాజకీయ రంగంలో ఎక్కడ ఎదుగుతాడోనని కొన్ని సైంధవ శక్తులు అడ్డుపడి జిల్లా చైర్మన్ పదవికి అడ్డుపడ్డారని బీ ఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశాడు. బిజెపి పార్టీ గెలవడంతో మన దశ దిశ మారుతుందన్నారు. నేటి వరకు అచ్చంపేట అభివృద్ధి గౌరవాన్ని పెంచడానికి నా వంతు కృషి చేస్తున్న అని ఈ సందర్భంగా తెలిపారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా ఎదురండి నమ్మిన పార్టీ కోసం ముందుండి నడిపించాలని మరోసారి గుర్తు చేశారు. నేను ఎంపీగా కొనసాగుతున్న వేళలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు నేషనల్ హైవే రోడ్లు, రైల్ మార్గం కోసం కృషి, ప్రపంచంలోనే రెండోదిగా నిల్వనున్న హైకాన్ బ్రిడ్జి సోమశిల లో ఏర్పాటు కోసం ప్రతిపాదనలు వచ్చాయన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో మామిడిపండ్ల కోసం పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాలు వస్తాయని తెలిపారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు అచ్చంపేట అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు వెళ్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. దేశంలో రాష్ట్రంలో బిజెపి పరిపాలన కొనసాగితే అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు.



ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ మాట్లాడుతూ.. మా నాన్న దీవెనలతో నాగర్ కర్నూల్ పార్లమెంటు లో నన్ను గెలిపిస్తే నాన్న చేసిన సేవలు కంటే అంతకు రెట్టింపుగా ప్రజలకు దగ్గర ఉండి సేవ చేస్తానన్నారు. నేను పక్కా లోకల్ ఇతర వారిలాగా ఎక్కడి నుండో వచ్చిన వలసవాదిని కాదు.. నా ప్రజల సమస్యలు తెలుసు.. వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని కార్యకర్తల సాక్షిగా మాట్లాడడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీలో యువ నాయకుని అయిన నేను ఎక్కడ ఎదుగుతానని స్థానిక నాయకులు నన్ను తెరపైకి రానివ్వకుండా చేశారన్నారు. ప్రజా తీర్పుతో నేడు కనుమరుగైపోయారని ఈ సందర్భంగా తెలిపాడు. ప్రతి బూతులు సభ్యులు భారతీయ జనతా పార్టీకి అధికంగా ఓట్లు వచ్చే విధంగా కంకణం కట్టుకొని పనిచేయాలని గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు అచ్చంపేట నుండే కొనసాగిస్తానని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ను కలవడానికి నాలుగైదు రోజులు గడిచిన నన్ను ఆయన దగ్గరికి రానివ్వలేదని, అలాంటిది భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నన్ను అక్కున చేర్చుకొని ఎంపీ అభ్యర్థిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. బిజెపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరాలని సభ ముఖంగా తెలిపాడు.

బీసీ జాతీయ సెల్ కమిషన్ తల్లోజి ఆచారి మాట్లాడుతూ.. బిజెపి జెండా కార్యకర్తలకు అండ అన్నారు. ఏడు నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి అందులో అచ్చంపేటలో మరింత మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. దేశం ప్రతిష్ట పెంచే ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. మన రాములన్న విసిరిన బాణం భరత్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే తీహార్ జైల్లో ఉన్నట్లేనని వ్యంగ్యంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మాటల గారడితో మాయమైపోతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయినా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని దుర్మార్గమైన పాలనలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో పేదరికంలో ఉన్నవారికి భారతీయ జనతా పార్టీ అక్కున చేర్చుకొని లక్షల ఇళ్లు మంజూరు చేసిందన్నరు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంటు కష్టాలు మొదలయ్యారని విమర్శించారు. మన యువ యంగ్ డైనమిక్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరాలని పార్టీ కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏలేటి సుధాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్, రాష్ట్ర నాయకులు మంగ్య నాయక్, మెట్టు కాడి శ్రీనివాస్, నరేంద్ర రావు, జిల్లా నాయకులు మండికారి బాలాజీ, గంగిశెట్టి నాగరాజు, మద్దెల పర్వతాలు, కొండల్ రెడ్డి, జానకిలతో పాటు మరి కొంతమంది అగ్రనేతలు, వివిధ గ్రామాల పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు వందలాదిగా పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా మరోసారి ఆర్కే ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి..)

స్వామి, ఈదఫా ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ బాడీగా ప్రకటించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. బార్ సభ్యుల సంక్షేమానికి, పౌర హక్కుల రక్షణకు పాటుపడుతూ తొర్రూర్ మండల కోర్టు పరిధిలో గల ప్రజలకు విలువలతో కూడిన న్యాయ సేవలందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, వల్లపు మహేష్, వల్లపు మధుసూదన్, పొడకంటి యాకాంబ్రం, మైలపాక అశోక్, ధరావత్ నగేష్, లింగాల శ్రీనివాస్, బానోతు లాలు, జెల్లా భాస్కర్, జనార్ధన్, యాకేందర్, నర్కుటి గోపాల్, గంపల ప్రవీణ్, బాషపంగు వెంకటేశ్వర్లు, క్లర్కులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్గికి బుగ్గి అయిన ఈతవనం

(మొదటిపేజీ తరువాయి..)

వివరాల ప్రకారం... గుర్తుతెలియని వ్యక్తులు పంట పొలంలోకి వచ్చి వందలకు పైన ఈత వనము, ఒక బైకులు దగ్ధం చేయడం జరిగిందని బాధితుడు దశరథం తెలిపారు. ఇట్టి విషయంపై స్థానిక అచ్చంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు తెలిపాడు. ఈ విషయంపై ఎస్సై రాములు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు. నష్టపోయిన రైతులు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గౌడ సంఘాల నేతలు కోరుతున్నారు.



## సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్న సిద్ధార్థ్ అదితి

- వనపర్తి జిల్లా శ్రీరంగాపురం రంగనాథ ఆలయంలో పెళ్లి వేడుకలు
- మిత్రులు సన్నిహితుల సమక్షంలో కళ్యాణం
- వనపర్తి చివరి సంస్థానాధీశులు రాజా రామేశ్వరరావు మనుమరాలే ఆదితీ రావు
- తమ పూర్వికులు నిర్మించిన ఆలయంలోనే వివాహం

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి :**

మరో టాలీవుడ్ సినీ ప్రేమ జంట రహస్యంగా పెళ్లి చేసుకొని ఒకటయ్యారు. చాలా కాలంగా ప్రేమలో ఉన్న టాలీవుడ్ హీరో సిద్ధార్థ్.. హీరోయిన్ అదితి రావు హైదరీ బుధవారం వనపర్తి జిల్లా శ్రీరంగాపురం లోని రంగనాథ స్వామి ఆలయంలో రహస్యంగా వివాహం చేసుకున్నారు. ఇరు కుటుంబాల పెద్దలు, అత్యంత సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో వీరు పెళ్లి చేసుకొని ఏడడుగులు వేశారని తెలుస్తోంది. తమిళనాడుకు చెందిన పురోహితులు వీరి పెళ్లి తంతును సంప్రదాయబద్ధంగా జరిపించారు. కాగా వివాహం తంతు పూర్తయ్యే వరకు ఆలయంలోకి మీడియాను స్థానికులను ఇతరులు ఎవరిని అనుమతించకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసుకున్నారు. పెళ్లి ఫోటోలు బయటికి రాకుండా ఆలయ కమిటీ సభ్యుల సెల్ ఫోన్ లను సైతం లోపలికి అనుమతించలేదని సమాచారం. కాగా వనపర్తి చివరి సంస్థానాధీశులు రాజా రామేశ్వర రావు మనుమరాలే ఆదితీ రావు హైదరి కావడం విశేషం. అలాగే శతాబ్దాల క్రితం వనపర్తి సంస్థానా ధీశులు కట్టించిన రంగనాథ స్వామి ఆలయంలోనే సిద్ధార్థ్, అదితి ల వివాహం జరిగడం మరో విశేషం. అయితే వీరి పెళ్లికి సంబంధించి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. అలాగే వీరి పెళ్లి ఫోటోస్ కూడా ఇంకా బయట కు రాలేదు. సిద్ధార్థ్, అదితి కలిసి మహా సముద్రం చిత్రంలో నటించారు. ఈ చిత్రీకరణలో ఏర్పడిన పరిచయమే ఆ తర్వాత ప్రేమగా మారిందని తెలుస్తోంది. వీరిద్దరికీ రెండో వివాహం అని తెలుస్తోంది. తన చిన్ననాటి స్నేహితురాలు మేఘనను పెళ్లి చేసుకున్న సిద్ధార్థ్ 2007లో ఆమెకు విడాకులు ఇచ్చాడు. అప్పటినుంచి సిద్ధార్థ్ ఒంటరిగానే ఉంటున్నాడు. అలాగే అదితికి కూడా ఇది సెకండ్ మ్యారేజ్. గతంలో సత్యదీప్ మిశ్రాను వివాహం చేసుకుంది. అతడితో 2012లో విడాకులు తీసుకుంది. తెలుగులో వి, సమ్మోహనం, అంతరిక్షం వంటి చిత్రాల్లో ఆదితి నటించింది. ప్రస్తుతం ఆమె సంజాయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన హీరామండిలో నటిస్తోంది.



# నేడు కోర్టు ఆవరణలో బార్ కౌన్సిల్ ఎన్నికలు

**నన్ను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేస్తా..**

**గెలుపోటములు సహజం అభివృద్ధి వైపే నా ప్రయాణం..**

**న్యాయవాది పోల్కంపల్లి రామ్మోహన్ రావు**



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, మార్చి 27:** నేడు అచ్చంపేట పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని సీనియర్ న్యాయవాది పోల్కంపల్లి రామ్మోహన్ రావు అన్నాడు. గురువారం నిర్వహిస్తున్న ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నని బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపాడు. 1983 - 84 సంవత్సరం నుండి 2015 సంవత్సరం వరకు ఎలాంటి ఎన్నికలు లేకుండా అంజన్ రావు ను ఏకగ్రీవంగా నియమించడం జరిగిందన్నారు. సీనియార్టీ ప్రకారం ఎన్నికలతో సంబంధం లేకుండా ఏకగ్రీవంగా బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా నియమించాల్సింది పోయి తమ స్వలాభాల కోసం సీనియర్స్ కు ఎన్నుకోకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి ఈ ఎన్నికల్లో సీనియార్టీ ప్రకారం ముందు వరుసలో నేను ఉండగా కొంతమంది శక్తులు అడ్డొచ్చి వేరే వారికి అవకాశం ఇవ్వడానికి చూస్తున్నారని మండిపడ్డాడు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి నేను సై అంటూ ముందుకు వస్తున్నాను అన్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన ఓడిపోయిన తప్పక కొన్ని హామీలు నెరవేరుస్తానని హామీ ఇచ్చాడు. అందులో కోర్టు ఆవరణంలో పరిశుభ్రత పచ్చదనం, తక్షణమే మంచినీటి సరఫరా, కోర్టులో పనిచేస్తు ఐదు సంవత్సరాల సీనియార్టీ ఉన్న ప్రతి జూనియర్ న్యాయవాదులకు నా సొంత ఖర్చులతో నెలకు 3 వేల ఆర్థిక సాయం, కోర్టులో పనిచేస్తున్న ఎన్ రోల్డ్ చేసిన న్యాయవాదుల, గుమస్తాల సంక్షేమం కోసం ప్రమాదవ షత్తు మరణిస్తే నా సొంతగా దహన సంస్కరణ కోసం రూ. 20 వేల ఆర్థిక సహాయం, డెత్ బెనిఫిట్ కింద రూ. లక్ష అందజేస్తానని తెలిపారు. ప్రధాన కోర్టు ఆవరణలో హైకోర్టు వారి అనుమతులు తీసుకొని క్యాంటీన్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఇక్కడ ఉన్న అడ్వకేట్లకు రోజు వచ్చే క్లైంట్లకు రూ. 25 భోజనం రూ. 10 లకే టిఫిన్, రూ. 3 లకే టీ లేదా మజ్జిగ అందిస్తానన్నారు. అలాగే మహిళా న్యాయవాదుల కోసం ప్రత్యేకంగా గది ఏర్పాటు, అందులో వారికి అన్ని సౌకర్యాలు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు. అచ్చంపేట బార్ కౌన్సిల్లో 27 మంది న్యాయవాదులు ఉన్నారని, అందులో పది మంది ఇప్పటికే అధ్యక్ష పదవి పూర్తి చేశారని ఆయన గుర్తు చేశారు. 11వ అధ్యక్షులుగా సీనియర్ అయిన నేను పోటీలో ఉంటానని తెలిపారు. గెలుపొందిన మరుక్షణమే ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తానని తెలిపారు. గెలిచిన ఓడిన న్యాయవాదుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానన్నారు.

# 100 రోజులు దాటిన ఆరు గ్యారంటీలు అమలు చేయని ప్రభుత్వం - బొమ్మెర రామమూర్తి

**ఆడపడుచులకు 2500 రూ ఇస్తానని చెప్పి ఇవ్వలేదు....**

**వాళ్లు చెప్పిన 420 అబద్ధాలతో పాటు ఆరు గ్యారెంటీలలో ఒకటి కూడా సరిగ్గా నిర్వహించలేదు - బొమ్మెర......**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మార్చి 27:** అందరికీ నమస్కారం నేను మీ బొమ్మెర రామ్మూర్తిని తెలంగాణ పోరాట యోధున్ని మధిర నియోజకవర్గం ఖమ్మం జిల్లా తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు విజ్ఞప్తి చేస్తున్నా మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటింది.వాళ్లు చెప్పిన 420 అబద్దాలతో పాటు ఆరు గ్యారెంటీల లో ఒకటి కూడా సరిగా నిర్వహించలేదు అని అన్నారు.మీరు క్లియర్ గా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిల తరపున వచ్చే వాళ్ళని నాయకులని అలాగే అభ్యర్థుల్ని నిలదీయాల్సిన అవసరం తెలంగాణ ప్రజలపై ఉన్నది అని అన్నారు. ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నా వారు చెప్పిన గ్యారెంటీలలో వంద రోజులలో అమలపరుస్తున్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్ని అమలపరచకుండా ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారో మీరు అడగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆడపడుచులకి 2500రూ మీ ఎకౌంట్లోకి వేస్తా అన్నారు వేశారా? ఆ విషయం కాంగ్రెస్ పార్టీని అడగాలని అన్నారు.వృద్ధులు వికలాంగులు వితంతువులకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తానన్నారు? వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తానన్నారు?ఎందుకు ఇవ్వలేదని అన్నారు.అలాగే రైతులు రుణమాఫీ వెంటనే చేస్తాను డిసెంబర్ 9 లోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తా అన్నారు ఇంతవరకు చేయలేదు. రైతు సోదరులు రైతు తల్లులు అందరూ కూడా ఇప్పుడు మొత్తం పంటలు వెండిపోతున్నాయి నీరు లేక పంటలు తగలబెట్టుకుంటున్నారు అని అన్నారు.ఇప్పుడు నిలదీయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పుడు ఎవరైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చారో వాళ్లని నిలదీయాల్సిన అవసరం ఉందని 2 లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తావో ఎందుకు చేయలేదో అని నిలదీయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతుబంధు 15వేల రూపాయలు ఇస్తా అన్నారు మరియు వడ్లకు అదనంగా 500 రూపాయలు ఇస్తా అన్నారు అది కూడా ఇవ్వలేదని అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు కేసీఆర్ ఇస్తూనే అది కాకుండానే తులం బంగారం ఇస్తా అన్నారు ఏ ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా? అని అన్నారు. ఇవన్నీ ఇవ్వలేదు కాబట్టి మళ్లీ మాటలు చెప్పి మూటలు కట్టుకోవడానికి ఓట్లు సంపాదించుకోవడానికి ఒక దుర్మార్గమైన కుట్రలతోనే మీ దగ్గరకు వస్తున్నారు. దయచేసి తెలంగాణ ప్రజలు కచ్చితంగా నిలదీసి నిక్కచ్చిగా మోసం చేసి మీ దగ్గరకు వస్తున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ వాళ్ళని ఎక్కడికి అక్కడ నిలదీయాలని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుడు మధిర నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ బొమ్మెర రామమూర్తి అన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ పాలనపై ప్రజలు మండి పాటు - ఇరుగు జానేష్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 27:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు మాట్లాడుతూ అమలు కనపడటం లేదు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఇస్తామని రైతులకు పంట సహాయంగా రైతు భరోసా ఇస్తామని మహిళలకు 500 సిలిండర్ ఇస్తామని ఆడబిడ్డలకు నెలకు 2500 ఇస్తామని విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కార్డు ఇస్తామని మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ కట్టిస్తామని వృద్ధులకు ఒంటరి మహిళలకు విడువలకు ₹4,000 పింఛన్ ఇస్తామని వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇస్తామని ఉద్యోగులకు పిఆర్సి ఇస్తామని కానిస్టేబుల్ కు ఇస్తామని హామీలు ఇచ్చి మాట తప్పింది చిన్న చిన్న కారు రైతులు లక్షయా 80 వేల రూపాయలు ఉన్న బ్యాంకు వారు అప్పు కట్టమని తిరుగుచున్నారు చిన్నా సన్నకారు రైతులకు కౌలు రైతులకు అర్హత పొంది రేషన్ కార్డు లేనివారికి బడుగు బలహీన వర్గాల వారిని ఈ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుచున్నాం.



# ఆళ్లపాడు గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్



**అన్నదాత ఆవేదన బాధాకరం....**

**రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు......**

**వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి......**

**డిప్యూటీ సీఎం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎండిపోయిన పంట పొలాలు.....**

**పట్టించుకోని అధికార యంత్రాంగం,కన్నెత్తి కూడా చూడని స్థానిక ఎమ్మెల్యే.....**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 27:** పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు బోనకల్ మండలంలో గత సంవత్సరం క్రితం పంట పొలాలను స్వయంగా కేసీఆర్ పరిశీలించి,పంట నష్ట పరిహారం అందజేశారు అని గుర్తు చేసిన కమల్ రాజు, కనీసం డిప్యూటీ సీఎం ఉన్న అసెంబ్లీ నియోజకవర్గంలో రైతుల కష్టాలను పట్టించుకునే నాధుడే లేడని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, జంగ రవి, పారప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, యార్లగడ్డ నరసింహారావు, కొండలరావు, మోదుగుల నాగేశ్వరావు, తదితర రైతులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# నూతన వధువు పెళ్లి ఖర్చులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక సాయం



**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:** పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన గాలి బాలయ్య, బాలమ్మ దంపతుల రెండవ కుమార్తె పెళ్లి ఖర్చులకోసం ఎమ్మెల్యే మెగా రెడ్డి 15 వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుడుకుంట్ల వెంకటస్వామి, టైలర్ రవి ల విజ్ఞప్తి మేరకు మేఘా రెడ్డి అడిగిన వెంటనే 15000 అందజేయడంతో బుధవారం వెంకటస్వామి తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పెళ్లికూతురు ఇంటికి వెళ్లి నూతన వధువుకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పేదింటి ఆడబిడ్డకు అడిగిందే తడవుగా ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి పెళ్లి కుటుంబీకుల తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ కేంద్రం సిద్ధం

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: నేడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నిక కోసం ఆర్డీవో కార్యాలయంలో 4వ నంబర్ పోలింగ్ కేంద్రం సకల సౌకర్యాలతో సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. 218 మంది ఓటర్లతో కూడిన 4వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక వసతులను చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని అనుమతి లేని వ్యక్తుల్ని పోలింగ్ కేంద్రం పరిసరాల్లో అనుమతించవద్దని అధికారులను ఆదేశించారు.

# సకల కళల సమాహారం నాటకం



వనపర్తి ప్రతినిధి నేటిఫోకస్ న్యూస్: నాటకం సకల కళల సమాహారమని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.బుధవారం ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ రంగస్థల కళాకారుడు,జిల్లా అదనపు ఎస్పీ తేజావత్ రాందాస్ ను కళా వేదిక ప్రతినిధులు ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ అతి ప్రాచీనమైన నాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.అనాదిగా నాటకం ప్రజల కాలక్షేపానికే గాక సమాజ మార్పుకోసం వేదికగా నిలిచిందని చెప్పారు.ఎంత ఉన్నత ఉద్యోగంలో ఉన్నప్పటికీ నిత్యం నాటక రంగాన్ని అభిమానిస్తూ ఆరాధిన్న గొప్ప కళాకారుడు తేజావత్ రాందాస్ అని శంకర్ గౌడ్ ఆయనను కొనియాడారు.ఈనాటి కార్యక్రమంలో డా.మురళీధర్,జనజ్వాల,చిన్నమ్మ థామస్ , యస్. చంద్ర శేఖర్,మల్యాల బాలస్వామి,సత్తార్,గంధం నాగరాజు, బైరోజు చంద్ర శేఖర్,డా.శ్యాం సుందర్,నందిమల్ల రాములు, రాంరెడ్డి,బుచ్చిబాబు,బండారు శ్రీనివాస్,నవీన్ రెడ్డి,శ్రీలక్ష్మి,అరుణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో తాగునీటి సమస్య, ఉపాధి హామీ పనులపై అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తాగునీటికి ఎలాంటి కొరత లేదని మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంలో సరైన పర్యవేక్షణ, సమన్వయం అవసరమన్నారు. కొన్నిసార్లు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయ పద్ధతుల్లో చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి సమస్య ఏర్పడినప్పుడు స్థానికంగా ఉన్న బోర్లు మోటార్లు రిపేర్లు చేయించి పెట్టాలని లీకేజీలు లేకుండా చూసుకొని అవసరమైతే ప్రైవేట్ బోర్లు లీజుకు తీసుకొని మంచినీటి సరఫరాలో బాధ్యతారహితం పనికిరాదన్నారు. మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ సిబ్బంది ఉదయాన్నే క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు గుర్తించాలన్నారు. వారంలో మూడు రోజులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కోరారు. తాగునీటి వృధాను అరికట్టి నీటిపై ప్రజలకు అవగాహన




కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్ తక్కువగా ఉందని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో తాగునీరు షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతివారం సకాలంలో మస్టర్ పూర్తిచేసి సమయానికి కూలీ డబ్బులు అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి ఫాగింగ్ బ్లీచింగ్ చేస్తూ దోమలు అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి డిపిఓ రమణమూర్తి మిషన్ భగీరథ ఎస్ ఈ జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టని తక్షణమే అమలు చేయాలి





**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని చట్టాన్ని అమలు చేయాలని మాదిగ సంఘాల నేతలు డిమాండ్.**

**విద్య హక్కు చట్టం అమలయ్యే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: విద్య హక్కు చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, మాదిగ సంఘాల నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ, మహా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగా నర్సింగ్ రావు మాదిగ, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డ యాదయ్య మాదిగల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2009 విద్య హక్కు చట్టం, ఇప్పటి బిజెపి ప్రభుత్వం 2020 విద్య హక్కు చట్టాలను అమలు చేస్తామని చెప్పి, నేటికీ అమలు చేయకపోవడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. విద్య హక్కు చట్టం అమలయితే దరిద్రరేఖకు దిగున ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. విద్య హక్కు చట్టం అమలయ్యే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యుద్ధం చేస్తామని వారు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు తము వ్యతిరేకం కాదని, విద్య హక్కు చట్టాన్ని అమలు చేస్తే మీకు కలిగే నష్టాన్ని కూడా మేమే ప్రభుత్వంపై ఉద్యమం చేసి, కార్పొరేట్ కళాశాల యజమానుల పక్షాన మా ప్రజా సంఘాలు నీకు అండగా ఉంటామని తెలిపారు. ఈ యొక్క రౌండ్ టేబుల్ సమావేశానికి విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్ హాజరై ఆయన మాట్లాడుతూ.... శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు ప్రతి సంవత్సరానికి 500వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని, మరి మిగతా పాఠశాలలో ఎన్ని వేల కోట్ల రూపాయలు ఫీజుల దోపిడీ చేస్తున్నారో అని అన్నారు. తక్షణమే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉన్నతవిధ చదువుకోవడం కోసం అవకాశం కల్పించాలని వారు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బహుజన కవి గాయకులు మచ్చ దేవేందర్, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వశపాక నరసింహా, సోషల్ జస్టిస్ షోరం వ్యవస్థాపక అధ్యక్షులు గ్యార శ్రీనివాస్, తెలంగాణ క్రైమ్ కంట్రోల్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్, దళిత ముస్లిం ఎక్తఫ్రంటు రాష్ట్ర అధ్యక్షురాలు సంగీత జిన్న, తెలంగాణ దండోరా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మీసాల రుద్రమదేవి, మహా ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు కొమురయ్య, ప్రభాకర్, యాదగిరి, తెలంగాణ దండోరా స్టూడెంట్ స్టేట్ కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం నాయకుడు అశోక్, వివిధ సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరిలో ఈటెల రాజేందర్ ఘనవిజయం పక్కా

## బిజేపి ఎన్నికల రథాలను జెండా ఊపి ప్రారంభించిన రామకృష్ణ

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: మల్కాజ్ గిరి లోక్ సభ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ విజయం ఖాయమని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మెంబర్ రామకృష్ణ తెలిపారు. బుదవారం మహేంద్ర హిల్స్ లో ఎన్నికల ప్రచార రథాలను బిజెపి నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నారని, ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు 400 ఎంపీలలో మల్కాజ్ గిరి అభ్యర్థి అయిన మాజీ మంత్రి, ఉద్యమకారుడు ఈటెల రాజేందర్ ఒకడిగా ఉంటారని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ తో పాటు కంటోన్మెంట్ అభివృద్ధి జరగాలంటే బిజెపి కి ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ నర్సింగ్ రావు,



కంటోన్మెంట్ అసెంబ్లీ కన్వీనర్ విజయనంధ్, అసెంబ్లీ కో కన్వీనర్ సతీష్, వార్డ్ అధ్యక్షులు విజయ్, రాజ మల్లేష్, శంకర్, అజయ్ గౌడ్, ప్రశాంత్, అరుణ్, టోపీ శంకర్, వెంకట్ చారి, తదితరులు పాల్గొన్నారు.